RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు 2


| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 203 | ఆగస్టు 24 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 203 | August 24 Monday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


## అల్పపీడనంపై అప్రమత్తత



**విశాఖపట్నం జనసంఘర్షణ**
బంగాళాఖాతంలో నూతనంగా అల్పపీడనం ఏర్పడటంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే అప్రమత్తమైంది. తీరప్రాంత జిల్లాల్లో పరిస్థితిని సమీక్షించిన హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, అత్యవసర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, మత్స్యశాఖలు సమన్వయంతో ఐపనిచేస్తూ ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా తీర ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ, సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.సముద్రంలో తీవ్ర అలజడి: ఈదురుగాలుల ముప్పు అల్పపీడనం తీవ్రత కారణంగా సముద్రంలో అలజడి రేగడంతో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తీర ప్రాంతాల్లో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలందరూ అనవసరంగా బయటకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ సూచనలను పాటించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు. సముద్రంలో తీవ్ర అలజడి: ఈదురుగాలుల ముపు అల్పపీడనం తీవ్రత కారణంగా సముద్రంలో అలజడి రేగడంతో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తీర ప్రాంతాల్లో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలందరూ అనవసరంగా బయటకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ సూచనలను పాటించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

## నేడు తెలంగాణాలో వర్షాలు



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు అత్యంత చురుగ్గా కదులుతుండటంతో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వీటి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం (ఆగస్టు 25) వరకు పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు . భారత వాతావరణ విభాగం హైదరాబాద్ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది.
హైదరాబాద్ నగరంలో మోస్తరు నుంచి భారీ జల్లులు
రాజధాని హైదరాబాద్ నగరంలోనూ ఆగస్టు 25 వరకు ఆకాశం మేఘావృతమై ఉంటుందని, నగరంలోని వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే సూచనలు ఉన్నాయని అధికారులు తెలిపారు. శనివారం నగరంలో కురిసిన వర్షానికి అత్యధికంగా షేక్‌పేట ప్రాంతంలో 43.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## భోగాపురం నుంచి ఏపీ సీఎం తొలి ప్రయాణం




**భోగాపురం జనసంఘర్షణ**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా భోగాపురంలోని 'అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్' నుంచి తన తొలి ప్రయాణాన్ని పూర్తి చేశారు. విశాఖపట్నంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న అనంతరం, ఆయన రాత్రికి భోగాపురం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ముఖ్యమంత్రితో పాటు పలువురు ఉన్నతాధికారులు ప్రత్యేక విమానంలో విజయవాడ సమీపంలోని గన్నవరం విమానాశ్రయానికి పయనమయ్యారు. ఎయిర్‌పోర్ట్ ప్రారంభమైన తర్వాత సీఎం ఇక్కడి నుంచి ప్రయాణించడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయి: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ఆర్థిక, పారిశ్రామిక రవాణా ముఖచిత్రాన్ని మార్చే లక్ష్యంతో రూపుదిద్దుకున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ నెల 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో నిర్మితమైన ఈ విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో విశాఖపట్నం సహా పరిసర ప్రాంతాలకు విదేశీ కనెక్టివిటీ, టూరిజం గణనీయంగా పెరగనుంది. తొలి ప్రయాణం సందర్భంగా విమానాశ్రయంలోని సదుపాయాలను, టెర్మినల్ నిర్వహణను సీఎం చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## కాల్పులకు బలైన భారతీయుడు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
అమెరికాలోని టెన్నెస్సీ రాష్ట్రంలో మరో భారత జాతీయుడు దుండగుడి కాల్పులకు బలైపోయారు. జాక్సన్ నగరంలో గురువారం సాయంత్రం జరిగిన దోపిడీ ప్రయత్నంలో గుజరాత్‌కు చెందిన సురేష్ పటేల్ (56) దారుణంగా హత్యకు గురయ్యారు. కుమార్తె కళ్లెదుటే తండ్రిని దుండగుడు కాల్చి చంపడం స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ంవఅఅవంంవవ పోలీసుల దర్యాప్తు దుకాణంలోకి చొరబడిన ఆగంతకుడు: గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో సురేష్ పటేల్‌కు చెందిన 'రిడ్జ్‌క్రెస్ట్ సెల్లార్స్' అనే లిక్కర్ షాప్‌లోకి మాస్క్ ధరించిన దుండగుడు తుపాకీతో ప్రవేశించాడు. డబ్బులు ఇచ్చినా కాల్పులు: తుపాకీతో బెదిరించి నగదు ఇవ్వాలని డిమాండ్ చేయగా, షాపులో ఉన్న పటేల్ దొంగకు డబ్బులు అందించారు. అయినా విచక్షణారహితంగా కాల్పులు జరిపిన నిందితుడు పటేల్‌ను అక్కడికక్కడే బలితీసుకున్నాడు. కళ్లెదుటే ఘాతుకం: ఈ దారుణ సంఘటన జరుగుతున్న సమయంలో సురేష్ పటేల్ కుమార్తె కూడా ఆయనతోనే షాపులో ఉంది. సీసీటీవీ ఆధారంగా గాలింపు: నిందితుడు గ్రే కలర్ హూడీ, జీన్స్ ధరించి ఉన్నట్లు సీసీటీవీ ఫుటేజీలో గుర్తించారు. దోపిడీ అనంతరం తెల్లటి కారులో పరారైనట్లు జాక్సన్ పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు.

## పర్యటనను అడ్డుకోవడంపై అభ్యంతరం



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పెట్టుబడులను ఆకర్షించడం, విద్యా రంగంలో భాగస్వామ్యాలు నెలకొల్పడం వంటి పనుల కోసం వెళ్తున్న సీఎంకు క్లియరెన్స్ ఇవ్వకపోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఐఓసీ వ్యాఖ్యానించింది. ప్రతిపక్ష రాష్ట్రాల పట్ల కేంద్రం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని, తెలంగాణ ప్రగతిని అడ్డుకునే యత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు.ఇదే సమయంలో గుజరాత్ ముఖ్యమంత్రి పర్యటనకు వెంటనే అనుమతులు మంజూరు చేయడంపై ఐఓసీ డబుల్ స్టాండర్డ్స్ ఆరోపణలను లేవనెత్తింది.

## ఇంటింటా నెట్‌జీరో ఆదర్శ గ్రామాలే లక్ష్యం

### ఇంటి నుంచే పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం

### అలవరం కోడూరులో నెట్‌జీరో విధానాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

**మాడుగుల :** పర్యావరణ పరిరక్షణను ఇంటింటి ఉద్యమంగా మార్చి... గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం నెట్‌జీరో గ్రామాల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఇంటి స్థాయి నుంచి కాలనీ, గ్రామ స్థాయి వరకు పర్యావరణహిత విధానాలను అమలు చేస్తూ.. క్రమంగా గ్రామాలను నెట్‌జీరో కమ్యూనిటీలుగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలవరం కోడూరులో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నెట్‌జీరో కార్యక్రమాలను పరిశీలించారు. నెట్‌జీరో గ్రామంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, సాధిస్తున్న లక్ష్యాలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమంత్రికి వివరించారు. ఇంటింటా సౌర విద్యుత్ వినియోగం, పరిశుభ్రమైన వంట విధానాలు, తడి వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారీ, మురుగునీటి నిర్వహణ వంటి చర్యల ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.వంటింటి వ్యర్థాలే సేంద్రియ ఎరువులునెట్‌జీరో కార్యక్రమాలను అమలు చేస్తున్న జె. మహేశ్వరరావు నివాసాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. మహేశ్వరరావు, ఆయన సతీమణి ఇంట్లో చేపడుతున్న పర్యావరణహిత కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఇంటి నుంచి వెలువడే తడి వ్యర్థాలను ప్రత్యేక కంపోస్టింగ్ గుంతల్లో వేస్తూ.. అక్కడికక్కడే సేంద్రియ ఎరువుగా మార్చుతున్న విధానాన్ని సీఎంకు చూపించారు. ఇలా ఇంట వండే తడి వ్యర్థాలను ఎరువుగా మార్చడం వల్ల ఎరువుల కొనుగోలు ఖర్చు తగ్గుదలతో పాటు వ్యర్థాల సేకరణ, రవాణా, నిర్వహణకు అయ్యే శ్రమ కూడా తగ్గుతుందని వివరించారు. వ్యర్థాన్ని సమస్యగా కాకుండా వనరుగా మార్చే ఈ విధానం గ్రామాల్లో విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.మురుగునీటికి ఇంటి వద్దే పరిష్కారంఇంటి నుంచి వెలువడే మురుగునీటిని రోడ్లపైకి వదలకుండా నిర్దేశిత గుంతల్లోకి మళ్లించే ఇన్‌సిటు వేస్ట్‌వాటర్ మేనేజ్‌మెంట్ విధానాన్ని కూడా సీఎం పరిశీలించారు. దీంతో కాలనీ రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటంతో పాటు దోమలు, ఈగల వృద్ధిని నియంత్రించవచ్చని లబ్ధిదారు వివరించారు.

ఈ విధానం ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పును తగ్గించడంతో పాటు కుటుంబాలకు, చుట్టుపక్కల ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ఇంధన వినియోగాన్ని తగ్గించేలా ఇంట్లో ఏర్పాటు చేసిన ఇండక్షన్ స్టవ్ పనితీరును కూడా లబ్ధిదారు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ఇంటిపై ఏర్పాటు చేసిన 3 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్‌ను సీఎం పరిశీలించారు. సౌర విద్యుత్‌తోనే ఇండక్షన్ స్టవ్‌ను వినియోగించడం ద్వారా అదనపు విద్యుత్ వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం లబ్ధిదారు కుటుంబంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సెల్ఫీ దిగారు.

## మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఏలూరు :** సిపిఐ మాజీ కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సూరవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు సిపిఐ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగింది. సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బి కే యం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సిపిఐ జాతీయ కార్యదర్శిగా అనేక పదవులలో కేంద్రస్థాయిలో పనిచేస్తూ విద్యార్థి, యువజన, కార్మిక, రైతాంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు సురవరం సుధాకర్ రెడ్డి చేశారని ఆయన గుర్తు చేశారు. సుధాకర్ రెడ్డి ఉద్యమ స్ఫూర్తితో, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కృష్ణ చైతన్య కోరారు. బి కే యం యు ఏలూరు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి బి కే యం యు జాతీయ ఉపాధ్యక్షులుగా ఉంటూ దేశంలోనూ రాష్ట్రంలోనూ భూమి లేని నిరుపేదలకు సాగు భూములు మరియు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ప్రముఖ పాత్ర వహించారని ఆయన తెలిపారు. సిపిఐ తలపెట్టిన మార్పు రావాలి మార్పు తేవాలి కార్యక్రమాన్ని జయప్రదం చేసే విధంగా సుధాకర్ రెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పార్టీ శ్రేణులకు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్ , అడ్డగర్ల లక్ష్మి ఇందిరా, సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు ఎం విజయ, కొల్లూరి సుధారాణి, జి స్వాతి, బళ్ళ కనక దుర్గారావు, నాగం అచ్యుత్, యర్రా వెంకటేశ్వర్లు, కనకం జగన్, ఉప్పులూరు లక్ష్మి, ఉప్పులూరి భవాని తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు

### భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్

**హైదరాబాద్** రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూములను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా? ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమిషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమిషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధానం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మెల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది. ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. ప్రాముఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తారు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయని కిషన్ రెడ్డి అన్నారు.

## స్వచ్ఛత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.

### పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యం.

### మొక్కలను నాటి, ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

**ముసునూరు :** ముసునూరు మండలం కాట్రేనిపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగామొక్కలను నాటి, అందరరీ చేత జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆలోచన చేసి, ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు. స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఎంతో కీలకమైనది అని, ప్రజలు భాగస్వామ్యంతో ప్రతి గ్రామాన్ని, ప్రతి పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ద గలమని అన్నారు. పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ రెండు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని అన్నారు. ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు వినియోగాన్ని పూర్తిగా మానివేసి, వాటిస్థానంలో గన్ని, క్లాత్ బ్యాగులను వినియోగించుకోవాలని అన్నారు. నా ఇల్లు, నా వీధి, నా గ్రామం, నా పట్టణం అనుకుని స్వచ్ఛంగా ఉండాలనే సంకల్పంతో ముందుకు రావాలని అన్నారు. మన జిల్లాను స్వచ్ఛంగా, ఆరోగ్యంగా, పచ్చగా, అభివృద్ధి పథంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో అదనపు తరగతి గదులు అసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలేసారని, వాటిని పూర్తిచేయాలని,

ఉపాధ్యాయులు కొరత ఉందని, ఖాళీలు భర్తీ చెయ్యాలని గ్రామస్తులు కోరగా, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సంధీప్ రెడ్డి, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, జిల్లా పంచాయతీశాఖ అధికారి జి.వి.కె.మల్లిఖార్జునరావు, వివిధ శాఖల అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్, క్యారీ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలి

-జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్

ఏలూరు, ఆగస్టు 22 (ఆర్ఎన్ఏ): స్థానిక జిల్లా పౌరసంబంధాధికారి కార్యాలయం శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగాజిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్ర నాథ్ ఆదేశాలు మేరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని, ప్రాంగణాన్ని కార్యాలయ సిబ్బంది చీపుర్లతో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాస్టిక్, క్యారీ బ్యాగులను వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు. తడి-పొడి వ్యర్థాలుగా వేసి ఇవ్వడమే ఒక మంచి అలవాటుగా చేసుకోవాలని కోరారు.

### అవగాహన సదస్సు

**ఏలూరు:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏలూరు వారి ఆధ్వర్యంలో ప్యానల్ న్యాయవాదులు పి.వెంకటేశ్వర రావు, జి.వి భాస్కర్, స్థానిక వట్లూరులోని ఎస్సీ బాలుర వసతి గృహము నందు శనివారం "జాగృతి పథకం 2025" క్రింద సాధికార యువత బలమైన భారతదేశం అంశం పైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఈ పథకం కింద యువతకు న్యాయ అక్షరాస్యత, బాలల న్యాయము మరియు న్యాయ ప్రాప్తిని ప్రోత్సహించడం అంటే అంశాలుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నేటి సమాజంలో యువత తెలిసి తెలియక మాదకద్రవ్యాలకు లోను కావడం, అలానే ర్యాగింగు, మానవ అక్రమాలకు గురికావడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. యువత విద్యా ఆభ్యాసంతో పాటు న్యాయ చట్టాలు పైన అవగాహనను కలిగి ఉండటం ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేస్తుందని సూచించారు, దేశభవిష్యత్తు నేటియువత భవిష్యత్తుతో ముడిపడి ఉందని, కావున యువత నేటిసమాజం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రామారావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు నిరసన సెగ

ఎల్లారెడ్డి, ఆగస్టు 22 (ఆర్ఎన్ఏ): కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు నిరసన సెగ తగిలింది. ఎల్లారెడ్డి మండలం మల్కాపూర్ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యేను గ్రామస్తులు అడ్డుకున్నారు. తమ గ్రామ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను నిలదీయడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి

**హైదరాబాద్ :** రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధి ఖాజాగూడలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ సమీపంలో తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అక్కడికక్కడే మృతి

చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముగ్గురు యువకులు బైక్‌పై ఖాజాగూడ నుంచి గచ్చిబౌలి అంజయ్య నగర్‌వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో స్టాఫ్ ఇంజినీరింగ్ కాలేజ్ 2వ గేటు సమీపంలో కేర్ హాస్పిటల్ మెయిన్ రోడ్డు వైపు మలుపు తీసుకుంటుండగా బైక్ అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో పశ్చిమ్‌బెంగాల్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అబ్బాస్ సిద్ధిక్ (25) తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అదే రాష్ట్రానికి చెందిన బైక్ నడిపిన సహస్ర ఛటోపాధ్యాయ (25), వెనుక కూర్చున్న అభిజిత్ సింగ్ (25) తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారు. సిద్ధిక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదు

### భూభారతి సదస్సులు, సాదాబైనామా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### ప్రజలను ఇబ్బంది పెడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

### రూ.230కే సిమెంట్ బ్యాగ్.. పేదల సొంతింటి కల సాకారం

### నిజామాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు స్థల పరిశీలన

### ఉమ్మడి నిజామాబాద్ లో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

**నిజామాబాద్ :** రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేను వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నర లోపు వ్యవసాయ భూములతోపాటు ఆబాదీ ఆస్తుల రీసర్వే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శనివారం నాడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అలాగే పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి గారు సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తే మాత్రం ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పదేపదే సూచించినా పనితీరులో మార్పు రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా అర్జీల పరిష్కారం లో జాప్యం చేస్తున్న తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రీ సర్వే చేపడుతోందని తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా, పట్టణం, గ్రామం, గూడెం, తండా అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు. 43వ డివిజన్‌లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లను పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి బిల్లులు సకాలంలో అందుతున్నాయా, నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తమ సొంతింటి కలను సాకారం చేసిందని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్దిదారుల సంతోషంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొంటూ, నూతన గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వస్త్రాలను బహూకరించారు. చివరి దశలో ఉన్న ఇళ్లను కూడా పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని

సూచించారు. అనంతరం ఐడీఓసీని ఆనుకుని నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిధుల కొరత లేదని, పనులు పూర్తయిన 24 గంటల్లోనే బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ భవన సముదాయాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి హౌసింగ్ శాఖకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్య పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 400 మంది లబ్దిదారులకు మంత్రి పొంగులేటి చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. మరో వారం, పది రోజుల్లో మరో 300 మంది లబ్దిదారులకు ఇళ్లు అందిస్తామని మంత్రి వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లను కలుపుకుని ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్లకు మంజూరు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతర పక్రియ అని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం అయ్యే వరకు విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో పేదలకు తగిన స్థాయిలో ఇళ్లు నిర్మించలేదని విమర్శించిన మంత్రి, గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్దిదారులకు అందించే బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, హౌసింగ్ శాఖ ఎండీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్ని వేదికగా ఎంచుకోండి

### 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడమే లక్ష్యం

### టెక్నాలజీ నుంచి జీవశాస్త్రాల వరకు..అపార అవకాశాలు

### అభివృద్ధి... జిల్లాలు, పట్టణాలు, గ్రామాలకు విస్తరించాలి

### మంత్రి ఎన్ .ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్** తెలంగాణకు రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి... తెలంగాణలోనే ఆవిష్కరించండి. ప్రపంచానికి అవసరమైన పరిష్కారాలను ఇక్కడే ఊహిద్దాం... ఇక్కడే ఆవిష్కరిద్దాం... ఇక్కడి నుంచే ప్రపంచానికి అందిద్దాం'అంటూ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రపంచ వ్యాపార, పారిశ్రామిక, సాంకేతిక రంగాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, నవకల్పనకు వెన్నుదన్నుగా నిలిచే యువశక్తి, పెట్టుబడులకు వేగంగా స్పందించే

# ఆత్మీయుని కుటుంబానికి అండగా జాతి బిడ్డల ఆపన్నహస్తం...

**బీర్కూర్, ఆగస్టు 23 (జన సంఘర్షణ):**
ఆపదలో ఉన్న ఆత్మీయుని కుటుంబానికి అండగా నిలవడమే మానవత్వమని చాటుతూ మాదిగ జాతికి చెందిన జర్నలిస్టులు, నాయకులు, ఎమ్మార్పీయస్ నాయకులు గరుగల్ల బాలరాజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న ఆధ్వర్యంలో బాలరాజ్ కుటుంబాన్ని పరామర్శించి, అందరి సహకారంతో రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాదేపురం గంగన్న మాట్లాడుతూ..... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి బాన్సువాడ నియోజకవర్గంలో గరుగల్ల బాలరాజ్ తనదైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచిన నిగర్వి బాలరాజ్ చేసిన సేవలను మాదిగ జాతి ఎన్నటికీ మరువదని అన్నారు. బాలరాజ్ కుటుంబానికి స్థానిక ఎమ్మార్పీయస్ నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గంగన్న భరోసా ఇచ్చారు. జాతి బిడ్డ కుటుంబాన్ని ఆదుకోవాలన్న పిలుపునకు స్పందించి ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ బాలరాజ్ కుటుంబం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక




సహాయం అందించిన వారిలో.. ఎర్రోళ్ల అశోక్ (మీర్జాపూర్), ముక్కగల్ల ప్రసాద్ (పాత బాన్సువాడ), ఎర్రోళ్ల సాయిలు మహారాజ్ (మీర్జాపూర్), ఎర్రోళ్ల భూమయ్య (కంశేట్‌పల్లి), బోయి సీతయ్య (టీచర్, బరంగ్ ఏడ్గి), బోయి చిన్న సాయిలు (బరంగ్ ఏడ్గి), కాదేపురం గంగన్న (జర్నలిస్ట్, బరంగ్ ఏడ్గి), ఎర్రోళ్ల గంగారాం (టీచర్, గోపన్‌పల్లి), కోటగిరి సతీష్ (జర్నలిస్ట్, లాడేగాం), మావురం సాయిబాబా (గిర్దావర్, దుర్కి), మారుశెట్టి హన్మండ్లు (జర్నలిస్ట్, కిష్టాపూర్), కూనింటి రాము (హాజీపూర్), టేకుర్ల సాయి (నసుర్లాబాద్), రొడ్డ వెంకటి (కంశేట్‌పల్లి), సంతోష్ (ఏఈ, ట్రాన్స్‌కో, నసుర్లాబాద్) ఉన్నారు. ఇదిలా ఉండగా, బాలరాజ్ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆర్థికంగా ఆదుకోవాలనుకునే దాతలు తమ వంతు సహాయం అందించాలని గంగన్న విజ్ఞప్తి చేశారు. కుటుంబానికి అండగా నిలిచేందుకు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా 9491738933 నంబర్‌కు ఆర్థిక సహాయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీయస్ నాయకులు, జర్నలిస్టులు, జాతి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో మెగా వైద్య శిబిరం...

- **528 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు.. మందుల పంపిణీ..**
- **ముఖ్య అతిథి గ్రామ సర్పంచ్కోటగిరి సర్పంచ్ బర్లమధుకర్..**
- **ఆయనతోపాటు బిజెపి బాన్సువాడ ఇంచార్జ్ ఎన్నారై శశాంక్..**

**కోటగిరి, ఆగస్టు 23 (జన సంఘర్షణ):**
గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో కోటగిరి మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణ మఠం, హైదరాబాద్ ఆధ్వర్యంలోని గ్రామశ్రీ వైద్య సేవలో భాగంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి, కోటగిరి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. శిబిరంలో మొత్తం 528 మంది రోగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్డియాలజీ విభాగంలో డాక్టర్ సుజని (కిమ్స్ కొండాపూర్), డాక్టర్ దిలీప్‌కుమార్ (ఎండీ జనరల్ మెడిసిన్, నిజామాబాద్), డాక్టర్ జయమ్మ, డాక్టర్ రమ్య, ఈఎన్‌టీ వైద్య బృందం, డాక్టర్ జంకార్ (ఎండీ), దంత వైద్యులు డాక్టర్ శీనునాయక్, ఫిజియోథెరపీ విభాగంలో డాక్టర్ మహేష్ తదితరులు



సేవలందించారు.

**విభాగాల వారీగా వైద్య పరీక్షలు..**

1- కార్డియాలజీ: 58 మంది...
2- కంటి పరీక్షలు: 120 మంది...
3- ఈఎన్‌టీ: 43 మంది..
4- జనరల్ మెడిసిన్: 97 మంది.
5- ఫిజియోథెరపీ: 50 మంది..
6- దంత పరీక్షలు: 40 మంది..
7- రక్తహీనత పరీక్షలు: 120 మంది...

మొత్తంగా 528 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి.... అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు.

**సేవా కార్యక్రమానికి విశేష స్పందన...**

ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ముందస్తు వైద్య పరీక్షలతో అనారోగ్యాలను గుర్తించి తగిన చికిత్స పొందేందుకు ఇటువంటి శిబిరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్, కోనేరు శశాంక్, రామకృష్ణ మఠం దోమలగూడ గ్రామ శ్రీ సేవా కార్యక్రమాల కోఆర్డినేటర్ వేణు, కోటగిరి రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోగినేని శివ శ్రీనివాస్, సభ్యులు హనుమంతరావు, నితిన్ చంద్ర, తోట శ్రీకాంత్, గదరాస్ గంగాధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన జిల్లాస్థాయి యోగా పోటీలు

**ఆగస్టు 23(జనసంఘర్షణ):**

**విజేతలు వీరే..**

చేగుంటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలకు జిల్లా నలుమూలల నుండి 200 పైబడి క్రీడాకారులు, క్రీడాకారిణిలు,మహిళలు,పురుషులు పాల్గొన్నారని మెదక్ జిల్లా అధ్యక్షులు కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.అండర్ 14 బాలికల ట్రెడిషనల్ విభాగంలో 1.అవ్యక్త 2.వర్ణశ్రీ 3.రచన ఎంపికయ్యారు. అండర్ 14 బాలుర విభాగంలో 1.లోకేష్, 2.శివప్రసాద్, 3.శ్రీకర్ ఎంపికయ్యారు. జూనియర్ బాలికల విభాగంలో 1.అవంతిక 2.సాత్విక, 3.రోజా స్టాండ్ బైగా పూజ,సంకి ఎంపికయ్యారు. జూనియర్ బాలుర విభాగంలో 1,మనితేజ, 2.నవదీప్, 3.అరుణ్ గౌడ్ స్టాండ్ బైగా శివ కుమార్, సాయిదీక్షిత ఎంపికయ్యారు. సీనియర్ బాలికలవిభాగంలో 1.మాధురి, 2.శ్రీవాణి, 3.రసజ్ఞ స్టాండ్ బైగా మమత ఎంపికయ్యారు. సీనియర్ బాలుర విభాగంలో 1.రాకేష్, 2. శ్రీశాంత్, 3. నిశాంత్ ఎంపికయ్యారు. సీనియర్ ఏ విభాగంలో 1, సుభాష్, 2, సుదర్శన్, 3.రాహుల్ స్టాండ్ బై గా బాలరాజు,నవీన్ ఎంపికయ్యారు. సీనియర్ బి విభాగంలో 1.నవీన్, 2. నాంపల్లి. 3. పెంట గౌడ్ స్టాండ్ బై గా రమేష్, ప్రవీణ్ ఎంపికయ్యారు. సీనియర్ సి విభాగంలో 1. మనోహర్, 2. చంద్రశేఖర్. 3. సంతోష్ స్టాండ్ బై గా భూపాల్ రెడ్డి, నాగరాజు అండర్ 14 ఆర్టిస్టిక్ గర్ల్స్..

**ఆర్టిస్టిక్ సింగల్ :** 1.శ్రావణరేఖ, 2.రచన,



3.విజయలక్ష్మి

**ఆర్టిస్టిక్ పెయిర్ :** 1,స్నేహుజ, పల్లవి
2.విలాసిని, ఆరాధ్య
3. సంగీత, నిహారిక

**రిథమిక్ పెయిర్ :** 1. దీక్ష,హర్షిత
2. సాయిపూజ,అవంతి
3. అనికిత,సింధూజ

**జూనియర్ గర్ల్స్ అండర్ 18. ఆర్టిస్టిక్ సింగల్ :**
1.రేఖ
2.సాఫియా
3.రమాదేవి

**ఆర్టిస్టిక్ పెయిర్ :** 1. సంకి, రమాదేవి

**రిథమిక్ పెయిర్ :** వైష్ణవి, శైలజ

**సీనియర్ మహిళలు ఆర్టిస్టిక్ సింగల్ :** 1.సుస్మిత
2.వైశాలి

**ఆర్టిస్టిక్ పెయిర్ : 1.** ఏ.నందిని, యం.నందిని
2. సుస్మిత, వైశాలి

**రిథమిక్ పెయిర్ :**1.శిరీష, మనోజ
2. శ్రీవాణి రసజ్ఞ

**బాలుర సబ్ జూనియర్ విభాగం.**

**ఆర్టిస్టిక్ సింగల్ :**1.మణికంఠ
2.రమేష్
3.శంకర్

**ఆర్టిస్టిక్ పెయిర్ :**1. కార్తీక్,గౌతం
2. వినోద్, జయకృష్ణ
3. శివానందు, పవన్

**రిథమిక్ పెయిర్ :**
1. నితీష్ రెడ్డి, యశ్వంత్

**అండర్ 18 ఆర్టిస్టిక్ సింగల్ :**
1. అరుణ్ గౌడ్
2. నవదీప్ సాగర్

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన చేగుంట గ్రామ సర్పంచ్, స్రవంతి సతీష్ , ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అబ్జర్వర్ తోట సతీష్, జడ్జిలు ముద్దుల సత్యం, శ్రీదేవి, మాలతి, మల్లీశ్వరి, శ్రీలత, నర్సింలు, మనిషా, రేఖ, అంజయ్య, దీపక్ ప్రసన్న తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- **జిల్లా కలెక్టర్ అంకిత్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం, ఆగష్టు 23(జనసంఘర్షణ):**



ఆగస్ట్ 24 వ తేదీ, కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఏఎన్ఎం కి గ్రామ మహిళలలు ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, ఆగష్టు 23(జనసంఘర్షణ):**



చర్ల మండలంలోని ఆర్.కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని దానవాయిపేట పి.హెచ్. సబ్ సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం కొమరం గాధెమ్మ ( గాయత్రి) సిస్టర్ కు గ్రామ మహిళలు ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు. చాలా సంవత్సరాలుగా ఈ సబ్ సెంటర్‌లో పనిచేస్తూ గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు విశేష సేవలందించిన గాదెమ్మ సిస్టర్ ఇటీవల బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో దానవాయిపేట గ్రామం సబ్ సెంటర్లో లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం దానవాయిపేట మహిళలు, వార్డ్ మెంబర్ కణితి రజిని ఆధ్వర్యంలో మహిళలు ఆమెను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా దానవాయిపేట వార్డ్ మెంబర్ కణితి రజిని మాట్లాడుతూ, “గాధెమ్మ సిస్టర్ మా గ్రామానికి కేవలం ఏఎన్ఎం మాత్రమే కాదు, మా కుటుంబంలో ఒకరు. గర్భిణీలను తన సొంత బిడ్డల్లా చూసుకుంటూ, పురుడు, టీకాలు, ఆరోగ్య సలహాలు ఇలా ప్రతి విషయంలో అండగా నిలిచారు. ఆమె బదిలీ మాకు తీరని లోటు” అని అన్నారు. గ్రామంలో ఎవరికి ఆరోగ్య సమస్య వచ్చినా పగలు, రాత్రి అని తేడా లేకుండా సేవ చేసిన ఆమెను గ్రామస్తులు కొనియాడారు. ఆమె భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ సోయం జానకమ్మ, మహిళా సంఘం సభ్యులు మడకం స్వరూప, కనితి సోనీ, మడకం కవిత, కుంజ భవాని, చింతకాయల సంధ్య, మడకం శిరీష, కారం నాగలక్ష్మి, కనితి పుష్ప, మడవి అనూష, నూపా సుమలత, కారం కావేరి, కారం ఉషారాణి, కారం శ్యామల, మల్లం సమ్మక్క, మడకం పెద్ద సమ్మక్క, చిన్న గొర్ల కృష్ణవేణి, శిరీష, మట్ట మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డి వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

- **పాయం వెంకటేశ్వర్లు దంపతులు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూర్గంపాడు మండలం, ఆగష్టు 23(జనసంఘర్షణ):**



బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సత్యవతి కుమారుడు చెన్నకేశవరెడ్డి, స్రవంతి రెడ్డి ల వివాహ మహోత్సవ వేడుక హెచ్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరైన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సతీ సమేతంగా హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, దొబ్బల వెంకటప్పయ్య, సామ శ్రీనివాస్ రెడ్డి, గణేష్ రెడ్డి, త్రిమూర్తులు, కటుకూరి శ్రీనివాసరావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కంగాల ముత్యాలక్క దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే

- **డాక్టర్ తెల్లం వెంకట్రావు**


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దుమ్ముగూడెం మండలం, ఆగష్టు 23(జనసంఘర్షణ):**



దుమ్ముగూడెం మండలం, రామచంద్రునిపేట గ్రామంలో సర్పంచ్ కంగాల నాగయ్య తల్లి, కంగాల ముత్యాలక్క దశదిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంగాల ముత్యాలక్క చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ , పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డి వారి వివాహ మహోత్సవం వేడుకలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, ఆగష్టు 23(జనసంఘర్షణ):**



పాల్వంచ మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,సత్యవతి కుమారుడు చెన్నకేశవరెడ్డి, స్రవంతి రెడ్డి వివాహ మహోత్సవ వేడుక హెచ్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
సోమవారం
24 ఆగస్టు 2026

## లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో 'మీట్ అండ్ గ్రీట్'లో ఏనుగు రవీందర్‌రెడ్డి...

బాన్సువాడ,/ ఆగస్టు 23/ (జన సంఘర్షణ):






తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి లండన్ పర్యటనలో భాగంగా నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ఏనుగు రవీందర్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ఆత్మీయంగా ముచ్చటించారు. లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రిని కలుసుకోవడం ద్వారా బాన్సువాడ నియోజకవర్గానికి సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించింది. ముఖ్యంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రితో ఏనుగు రవీందర్‌రెడ్డి చర్చించినట్లు సమాచారం. నియోజకవర్గ పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకోవడంతో పాటు, పార్టీని మరింత బలోపేతం చేయడంపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. లండన్‌లో జరిగిన ఈ 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితో ఏనుగు రవీందర్‌రెడ్డి కలిసి పాల్గొన్న దృశ్యాలు బాన్సువాడ కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తిని రేకెత్తించాయి.

## ఎస్.ఐ.ఆర్ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- **ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు పిలుపు**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, ఆగష్టు 23(జనసంఘర్షణ):


భద్రాచలం నియోజకవర్గంలో ఎస్.ఐ.ఆర్ శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆత్మ కమిటీ చైర్మన్, భద్రాచలం కాన్స్టెన్సీ ఇందల గోపాల బుచ్చిబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భద్రాచలం నియోజకవర్గ ఎస్.ఐ.ఆర్ కోఆర్డినేటర్ జక్కని అనిత, ఉదయం 10 గంటలకు భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసి ఎస్.ఐ.ఆర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన ఎస్.ఐ.ఆర్ బి.ఎల్.ఏ లు, సూపర్వైజర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, పి.ఏ.సి.ఎస్ చైర్మన్లు, ఆత్మ కమిటీ చైర్మన్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## బాన్సువాడ నియోజకవర్గంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్


బాన్సువాడ, ఆగస్టు 23 (జనసంఘర్షణ):





బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు వివాహ వేడుకల్లో తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి భవిష్యత్ జీవితం ఆనందమయంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి కుటుంబంతో ఆత్మీయంగా కలిసిపోతూ, శుభకార్యాల్లో పాల్గొనడం ద్వారా ప్రజలతో తన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్నారని నాయకులు పేర్కొన్నారు. వివాహ వేడుకలు కేవలం కుటుంబాల కలయిక మాత్రమే కాకుండా, సమాజంలో సత్సంబంధాలు, ఆత్మీయతను పెంపొందించే సందర్భాలని కాసుల బాల్‌రాజ్ అన్నారు. నూతన దంపతులు పరస్పర అవగాహనతో, ప్రేమాభిమానాలతో జీవితం సాగించి కుటుంబాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్యే నాయకత్వం.. శుభకార్యాల్లో ఆత్మీయత.. నూతన వధూవరులకు ఆశీస్సులే శుభాకాంక్షలు!

## చింతల మణెమ్మ-స్వామి ముదిరాజ్ కుమారుడు మధుబిశిరీష వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా రామాయ ంపేట మున్సిపా లిటీలో పరిధిలోని చింతల స్వామిబిమణెమ్మ ముదిరాజ్ కుమారుడు మధు-శిరీష ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, బిఆర్ఎస్ నాయకులు సుప్రభాత రావు, మద్దెల రమేష్,హస్నోదీన్, రొయ్యల నవీన్, వంశీ సాగర్, మార్కు రాజు, కన్నాపురం సందీప్, రాచూరి శ్రీనివాస్, రేవెలి వినయ్ సాగర్, అల్లాడి వెంకటేశ్, సంపత్, వంశీ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ గ్రామ మాజీ సర్పంచ్ సంగు స్వామి కుమార్తె దీపిక సాయిబాలు నిశ్చితార్థం మహోత్సవానికి హాజరైన కాంటారెడ్డి తిరుపతిరెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సంగు స్వామి కుమార్తె దీపిక సాయిబాలు నిశ్చితార్ధ మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యం రెడ్డి,వెంకట్ రెడ్డి, మాజీ ఏడుపాయలు చైర్మన్ బాలా గౌడ్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకుడు పడాల సతీష్, మాజీ సర్పంచ్ తిరుమల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంతన్నపై ప్రేమ.. అభిమానమే కాదు ఓ ఆత్మీయ బంధం!

హైదరాబాద్, ఆగస్టు 23 (జన సంఘర్షణ):






ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అభిమానులు, కార్యకర్తలు చూపిస్తున్న అభిమానం ప్రత్యేకంగా నిలుస్తోంది. రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా తమలో ఒకరిగా భావిస్తూ పలువురు "రేవంతన్న" అంటూ ఆత్మీయతను చాటుకుంటున్నారు. రేవంతన్నపై ఉన్న అభిమానాన్ని ఒక్కొక్కరు ఒక్కో విధంగా వ్యక్తం చేస్తున్నారు. ఆయనను కలిసిన సందర్భాల్లోనూ, వివిధ కార్యక్రమా ల్లోనూ అభిమానులు చూపిస్తున్న ప్రేమ, ఉత్సాహం.... ప్రత్యేక ఆకర్షణగా మారుతోంది. పదవులు, రాజకీయాలకు అతీతంగా ఏర్పడిన ఈ అనుబంధం తమ అభిమానానికి ప్రతీకగా నిలుస్తోందని కార్యకర్తలు చెబుతున్నారు. "రేవంతన్న అంటే కేవలం ఒక పేరు కాదు.... మాకు ఒక నమ్మకం. ఆయనపై ఉన్న అభిమానం, ప్రేమను మాటల్లో పూర్తిగా చెప్పలేం" అంటూ అభిమానులు భావోద్వేగం వ్యక్తం చేస్తున్నారు. అభిమానం అంటే కేవలం నినాదాలు కాదు.. ఆప్యాయత అంటే కేవలం మాటలు కాదు.. మనసుకు నచ్చిన నాయకుడిపై చూపించే ప్రేమే నిజమైన అభిమానం.

## నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం



నిజామాబాద్, ఆగస్టు 23 (జన సంఘర్షణ):

నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొనడం జరిగింది. పార్టీ కార్యక్రమాలు, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై నిర్వహించిన ఈ సమావేశం సందర్భంగా ముఖ్య నాయకులతో కలిసి పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్, డీసీసీ అధ్యక్షులు మానెగారి నగేష్ రెడ్డి, సిటీ ప్రెసిడెంట్ బొబ్బిలి రామకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ నాయకులు సింగం వెంకటేష్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ నాయకత్వం సూచనల మేరకు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు.

## భావన డయా బెస్ట్ రైస్ షాపు ప్రారంభోత్సవం

- **ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణం, ఆగష్టు 23(జనసంఘర్షణ):

భద్రాచలం యూబీ రోడ్‌లో శ్రీ హరిహర ట్రేడ్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భావన డయా బెస్ట్ రైస్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి శేషులు ఏడ్ల గంగరాజు దశ దిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

- **నూగురు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరప శ్రీనివాసరావు.**

ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, ఆగష్టు 23(జనసంఘర్షణ):



వెంకటాపురం మండలం, ఏదిర గ్రామంలో కీర్తిశేషులు ఎడ్ల గంగరాజు పెద్దకర్మకు నూగురు చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరప శ్రీనివాసరావు, క్రాంతి కుమార్, బోర పెద్దిరెడ్డి, ఆవుల శ్రీనివాస్ రావు, చిడెం వాసు, కంతి శ్రీను, శ్యామల తరుణ్, వెంకట ాపురం మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవీన్ బీబీపేట్, ఆగస్టు 23 ( జన సంఘర్షణ )



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన అల్లంగల్ల చంద్రం, వయస్సు 39 సంవత్సరాలు, వ్యవసాయ వృత్తి, అనారోగ్యం మరియు వైద్య ఖర్చుల కారణంగా అప్పులు కావడంతో కొంతకాలంగా మానసికంగా ఆందోళనకు గురవుతున్నాడు. ఆదివారం ఉదయం సుమారు 07:30 గంటలకు వ్యవసాయ క్షేత్రం నుండి ఇంటికి వచ్చిన అనంతరం, అతని భార్య లక్ష్మి నీరు తీసుకురావడానికి బయటకు వెళ్లింది. సుమారు 08:00 గంటలకు తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు లోపల నుండి గడియ వేసి ఉండటంతో, కిటికీలోంచి చూడగా చంద్రం ఇంట్లోని దూలానికి నైలాన్ తాడుతో ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే ఇరుగుపొరుగు వారి సహాయంతో ఇంట్లోకి ప్రవేశించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.
అనారోగ్యం, వైద్య ఖర్చుల కారణంగా ఏర్పడిన అప్పుల భారాన్ని తట్టుకోలేక మానసిక ఆందోళనతో చంద్రం ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య తెలిపింది. ఈ ఘటనపై ఎటువంటి అనుమానం లేదా ఎవరి మీదా ఆరోపణలు లేవని ఆమె తెలిపింది. ఈ మేరకు కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నాము. అని బీబీపేట్ ఎస్సై తెలిపారు.

# నేడు ఉదయం 11 గంటలకు మెదక్ పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో రాజకీయ వ్యవహారాల కమిటీ ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశం

- మెదక్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మందుల గంగాధర్ తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జన సంఘర్షణ)



24న సోమవారం ఉదయం 11-00 గంటలకు మెదక్ పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్ లో పి ఎ సి ( రాజకీయ వ్యవహారాల కమిటీ) ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశం కలదు. ఈ సమావేశానికి గౌరవనీయులైన మహేష్ కుమార్ గౌడ్, పిసిసి అధ్యక్షుడు, దామోదర్ రాజనర్సింహ ఆరోగ్యశాఖ మంత్రి, గౌరవనీయులు వివేక్ వెంకటస్వామి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, మెదక్ శాసనసభ్యుడు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కర్, శాసనసభ్యుడు సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొననున్నారు.
**మోటార్ సైకిల్ ర్యాలీ :** పట్టణంలోని వెల్కమ్ బోర్డు ( నర్సాపూర్ రోడ్ ) నుండి వినాయక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కావున మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,మాజీ వైస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్ లు,కోఆప్షన్ సభ్యులు, యువజన, మహిళా అన్ని రకాల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రతి ఒక్కరూ హాజరు కాగలరని మా యొక్క మనవి.

# శ్రావణ ఆదివారం కొయ్యగుట్ట మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జన సంఘర్షణ)



మెదక్ మండలం మంబోజిపల్లి కొయ్యగుట్ట మల్లన్న ఆలయంలో శ్రావణమాసం ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజారి మల్లన్న ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, అలంకరణ, హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన వితరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో వైభవంగా ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ...!

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు

బాన్సువాడ, ఆగస్టు 23 (జన సంఘర్షణ):
బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన, నందీశ్వర స్థిర ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి- పుష్ప దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పోచారం శంభురెడ్డి-ప్రేమల దంపతులు, బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు, ఆలయ నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం చేసుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆధ్యాత్మిక



అనుభూతిని పొందారు. ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ, నందీశ్వర స్థిర ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మహోత్సవానికి హాజరైన అతిథులు, భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


# బంజారా సంస్కృతిలో తీజ్ పండుగకు ప్రత్యేక స్థానం



ఆగస్టు 23 (జన సంఘర్షణ):
ప్రకృతితో పాటు అందరిని ఒకే చోటు కలిపే మహోన్నత పండుగ తీజ్ భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ బంజారా(లంబాడా ) సమాజం అనాదిగా ప్రకృతి నీ ప్రేమిస్తూ ప్రకృతితో మమేకమై,జీవిస్తున్న సమాజం అని,తమ జీవన విధానంలో, ప్రకృతికి భూమికి, పంటలకు, పశుసంపదకు విశేషస్థానం ఉందని, విశిష్ట పండగల్లో తీజ్ఒకటని, భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు, గ్రామం లో గత తొమ్మిది రోజులుగా యువతులు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి ఈ రోజు నిమ్మజన కార్యక్రమం ఉన్నదని దేవుళ్ళకు నైవేద్యం సమర్పించిన అనంతరం బంజారా సంప్రదాయం నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, బానోత్ రాందాస్ నాయక్, లకావత్ దామ్లా,భగవాన్ దాస్, హాతీయ, బాబా, తోప్య,బానోత్ రాంచందర్,బానోత్ మంగీలాల్, లావుడ్యాఈర్య,భూక్యా తారాచంద్ వీరన్న, గాంధీ, రాంబాబు, గోబ్రియ, బాబు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా యస్.కొండాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కుంట యేసు కుమార్తె సౌమ్య వివాహ వేడుకకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులు సౌమ్య-రవికిరణ్‌లను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఏమా చంద్రం, మల్లుపల్లి సర్పంచ్ ఇమ్మడి నరేష్, కొండాపూర్ మాజీ సర్పంచ్ సత్యగౌడ్, మండల నాయకులు శంకర్‌గౌడ్, గొల్ల కుమార్, చాకలి శేఖర్, పోతరాజు రాజు, ఎల్లోల్ల నవీన్, అంబి సురేష్, సత్యం, రంగి బాలేష్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికురాలు పనిచేస్తుండగా గుర్తుతెలియని కారు ఢీ..

- తీవ్ర గాయాలు.
- వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్సలు నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.
- కార్మికురాలకు మెరుగైన వైద్యం అందించాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తుండగా మున్సిపల్ సిబ్బంది అయినా కళావతికి ఆమెను గుర్తు తెలవని కారు ఢీకొనడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు హుటాహుటీన ఆసుపత్రికి రావడం జరిగింది. ఈ విషయాన్ని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకి తెలియజేయగా బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్ లు దేవుని రంజిత్, డాకి శ్యామల స్వామి, గూగులోత్ రవి, పట్టణ అధ్యక్షుడు చింతల స్వప్న స్వామి, కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి సన్నిధిలో అన్నప్రాసన వేడుక

- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు
- కొత్తగూడెం ఏమ్మెల్యే



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, ఆగష్టు 23(జనసంఘర్షణ):
చర్ల మండలం, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, చర్ల మండల కార్యవర్గ సభ్యులు, 45 ఏళ్ల ప్రజాప్రతినిధి అయినటువంటి పాలంచ రామారావు కుమారుడు, డాక్టర్ జగన్, కుమార్తె కుమారుడు అన్నప్రాసన్న వేడుక పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి వద్ద జరిగిన వేడుకకు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి. కొత్తగూడెం కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, మాజీ సర్పంచ్ నుప తిరుపతి, పాలంచ రామారావు, శ్యామల రామారావు, పాలెం సత్యనారాయణ, సాధన పల్లి సతీష్, నూప రాము, డబ్బా శంకర్, డాక్టర్ సోమరాజు, పాయం జై బాబు, శ్యామల రామారావు, బెండ బోయిన రామయ్య, వైయస్ గిరి, కార్పొరేటర్లు, సర్పంచులు ఆశీర్వదించారు. తదితరులు పాల్గొన్నారు.

# అర్వింద్‌ది సంస్కారం లేని రాజకీయం..

- ఇకనైనా పద్ధతి మార్చుకోవాలి: ధర్మపురి సంజయ్..!
- సీఎం రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలు సరికాదు.. బేషరతుగా క్షమాపణ చెప్పాలి...!!

నిజామాబాద్ ప్రతినిధి/, ఆగస్టు 23/ (జన సంఘర్షణ): గౌరవప్రదమైన ఎంపీ పదవిలో ఉన్న ధర్మపురి అర్వింద్ తన హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని, వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలకు స్వస్తి పలకాలని నిజామాబాద్ తొలి మేయర్, కాంగ్రెస్ నేత ధర్మపురి సంజయ్ హెచ్చరించారు. రాజకీయంగా విమర్శలు చేయడంలో తప్పులేదని, అయితే వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. నిజామాబాద్ అభివృద్ధి, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ఎంపీ వాటిని పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. తెలంగాణ సమాజం ఎన్నుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అహంకారపూరితంగా, అనుచితంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

**వ్యక్తిగత దూషణలు రాజకీయాల్లోకి తేవద్దు...!!**

సీఎంను ఉద్దేశించి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం, శారీరక ఆకృతిపై మాట్లాడటం రాజకీయ సంస్కారానికి ఏమాత్రం తగదని సంజయ్ అన్నారు. ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని హితవు పలికారు. "నీతులు చెప్పడం...నికృష్ట రాజకీయాలు చేయడమే మీ సిద్ధాంతమా?" అంటూ అర్వింద్‌ను సంజయ్ ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలకు దిగడం సంస్కారహీనతకు నిదర్శనమన్నారు. అర్వింద్ మాట్లాడుతున్న భాషను ఆయన సొంత పార్టీకి చెందిన నేతలు సైతం సమర్థించడం లేదని పేర్కొన్నారు.

**బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది...**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తుండటంతో బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని సంజయ్ విమర్శించారు. ప్రజాబలంతో గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎన్ని విమర్శలు చేసినా ఆయన ప్రజాదరణ తగ్గదన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో వ్యక్తిగత దూషణలకు, కించపరిచే వ్యాఖ్యలకు స్థానం లేదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో



విమర్శలు విధానాలపైనే ఉండాలని, వ్యక్తిగత జీవితాలు, శారీరక అంశాలను ప్రస్తావించడం తగదన్నారు.

**బేషరతుగా క్షమాపణ చెప్పాలి...**

ఇకనైనా అర్వింద్ ధర్మపురి తన వైఖరిని మార్చుకోవాలని సంజయ్ సూచించారు... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను గుర్తించి హుందాగా వ్యవహరించాలని, లేదంటే ప్రజలే తగిన సమయంలో సమాధానం చెబుతారని సంజయ్ హెచ్చరించారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గానికి అభినందనలు..

- ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డి, ఆగస్టు 23 (జన సంఘర్షణ): కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ... పద్మశాలి సంఘం సమాజ అభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘం అభ్యున్నతితో పాటు సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యం



ఇవ్వాలని సూచించారు. పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు.

**నూతన కార్యవర్గానికి అభినందనలు..**

ప్రమాణ స్వీకారం చేసిన నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సంఘం ఐక్యతను కాపాడుతూ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి



చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు... సబ్బాని కృష్ణహరి, ఉపాధ్యక్షులు అలవాల సతీష్, వెంకటస్వామి, పడిగ శ్రీనివాస్, కొండ రమేష్, సహాయ కార్యదర్శి శ్రీనివాస్, బండమీది రాజేశం, నరసయ్య, వెంకటస్వామితో పాటు పద్మశాలి సంఘం సభ్యులు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలాస్ నాలా వద్దకు హుటాహుటిన చేరుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు







- వరద పరిస్థితిని స్వయంగా పర్యవేక్షణ..
- ప్రజల భద్రత కోసం నీటి మళ్లింపు చర్యలు

జుక్కల్, ఆగస్టు 23 (జన సంఘర్షణ): కౌలాస్ నాలా ప్రాజెక్టులో నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరువైన సమాచారం అందుకున్న జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు హుటాహుటిన హైదరాబాద్ నుంచి ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. ప్రాజెక్టు పరిసరాల్లో నెలకొన్న పరిస్థితిని అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ.... ప్రాజెక్టులోకి భారీగా చేరుతున్న అదనపు నీటిని కౌలాస్ నాలా వాగులోకి మళ్లించేలా అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణ చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహం, ప్రాజెక్టు పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

**ముందస్తు చర్యలపై ఎమ్మెల్యే దృష్టి**

వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. "ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యం".. అన్న లక్ష్యంతో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని పర్యవేక్షించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వరద పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని ఆయన కోరారు.

# ఏలే ప్రవీణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

నిజాంసాగర్, /ఆగస్టు 23/ (జన సంఘర్షణ): కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పెద్దనాన్న కుమారుడు, సోదరుడు ఏలే ప్రవీణ్ కుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం ప్రవీణ్ కుమార్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ప్రవీణ్ కుమార్ మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకున్న నారాయణకు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ మోహన్ నాయక్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట మండలం దామరచెరువు గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ కుస్తీ నారాయణ ఇటీవల యాక్సిడెంట్‌లో కాలు ఫ్రాక్చర్ అయ్యి చికిత్స నిమిత్తం ఇంటికి చేరుకున్నారు. ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా వారి ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, రమేష్, నీల స్వామి, అనంత్, స్వామి, కుస్తీ స్వామి, సురేష్, సునీల్. ఈ కార్యక్రమానికి రామాయంపేట జర్నలిస్టుల సంఘం పత్రిక విలేకరులు పాల్గొన్నారు. జి డిజి శ్రీనివాస్ శర్మ,అమరేందర్ రెడ్డి, మల్లేశం, దేవరాజు, రాము, రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే బ్రిడ్జి పనులు 23వ తేదీ నుండి నిర్మాణం పనులు జరుగుతున్నవి

- మెదక్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జన సంఘర్షణ) మెదక్ నుండి చేగుంటకు, చేగుంటనుండి మెదక్ కు బస్సులో వెళ్లే ప్రయాణికులకు తెలియచేయునది ఏమనగా చేగుంట వద్ద ఉన్న రైల్వే బ్రిడ్జితేదీ 23.08.2026 నుండి నిర్మాణము జరుగుచున్నది. మెదక్ నుండి చేగుంటకు వచ్చిపోయే తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సమస్థకు చెందిన బస్సులు అన్ని పోలీస్ స్టేషన్ ముందు వున్న గ్రౌండ్ వరకు వచ్చి వెళ్లుతాయి. కావున ప్రయాణికులు ఇట్టి విషయాన్ని గమనించగలరు.

# ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ పిసిసి సమావేశానికి 24న టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ రావడం జరుగుతుంది.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జన సంఘర్షణ)



మెదక్ ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ పీఏసీ సమావేశంకు తేదీ: 24-08-2026, సోమవారం సమయం: ఉదయం 9 9.30గంటలకు టీపీసీసీ అధ్యక్షులు ఒ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రామాయంపేటకు వస్తున్నారు. కాబట్టి మనం అందరం కలసి మన యంల్ఏ రోహిత్ రావు,హన్మంతరావు గారి ఆధ్వర్యంలో ఘన స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాం. కావున రామాయంపేట మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ కోఆప్షన్ మెంబర్స్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

# వనభోజనాలు చేయడం కోసం వెళ్లేందుకు ముందు లక్ష్మీ నరసింహ స్వామికి గ్రామ సర్పంచ్ సమక్షంలో పూజలు నిర్వహించిన అనంతరం వనభోజనాలు చేయడం జరుగుతుంది.

- ఝాన్సీ లింగాపూర్ గ్రామంలోని హోలియా దాసరి వారు వనభోజనాలకు వెళ్లడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ మానెగల రామకృష్ణ తెలిపారు.
- ఇది గ్రామంలో అనాదిగా వస్తుందని ఆయన తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (జన సంఘర్షణ) మెదక్ జిల్లా రామాయంపేట మండలం జాన్సీ లింగాపూర్ గ్రామంలో వనభోజనాలకు గ్రామంలో అన్ని కులాల కంటే ముందుగా పోలియో దాసరి వారు వనభోజనాలకు వెళ్లడం జరుగుతుందని ఇది అనాదిగా ఆనవాయితీ అని గ్రామ సర్పంచ్ మానెగల రామకృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్దకు వెళ్లి పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టినట్లు ఆయన తెలిపారు.



# జిల్లా కేంద్రాల్లోనే 90 శాతం వైద్య చికిత్సలు

❑ ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాం: మంత్రి దామోదర్ రాజనర్సింహ





**నారాయణఖేడ్, ఆగస్టు 23 (జన సంఘర్షణ):**
జిల్లా కేంద్రాల్లోనే సుమారు 90 శాతం వైద్య చికిత్సలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజారోగ్య వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా నారాయణఖేడ్ పట్టణంలో ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ను మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులను పెంచడంతో పాటు, వైద్య సిబ్బంది, అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో ఆదరణ క్రమంగా పెరుగుతోందని, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్నచిన్న వైద్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నారాయణఖేడ్ ప్రాంతంలో ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# కౌలాస్ నాలా గేట్ల ఎత్తివేతకు అవకాశం..

❑ 24-48 గంటల్లో గేట్లు ఎత్తే ఛాన్స్.
❑ దిగువ ప్రాంతాల ప్రజలకు అధికారుల హెచ్చరిక....



**జుక్కల్, ఆగస్టు 23 (జన సంఘర్షణ):**
కౌలాస్ నాలా ప్రాజెక్టులో నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరువ కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 457.60 మీటర్ల నీటిమట్టం ఉండగా.. పూర్తి స్థాయి నీటిమట్టం 458 మీటర్లుగా ఉంది. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగి వరద ప్రవాహం మరింత పెరిగితే రానున్న 24-48 గంటల్లో ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు వెల్లడించారు.

**దిగువ ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక...**

కౌలాస్ నాలా గేట్లు ఎత్తే పరిస్థితి ఏర్పడితే దిగువకు ఒక్కసారిగా వరద నీటి ప్రవాహం... పెరిగే అవకాశం ఉన్నందున వాగు పరివాహక ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా రైతులు, గొర్రెల కాపరులు, పశువుల కాపరులు వాగులు, కాలువలు, నీటి ప్రవాహ ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరించారు.

**వాగుల్లోకి వెళ్లొద్దు....**

ప్రస్తుతం వర్షాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఎవరూ అత్యవసరం లేకుండా వాగులు దాటడం, వాగు పరిసరాల్లోకి వెళ్లడం చేయవద్దని అధికారులు సూచించారు. పిల్లలు, వృద్ధులు నీటి ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, ప్రాజెక్టులోకి వస్తున్న వరద ....లినీటి ప్రవాహం, నీటిమట్టాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా అధికారుల సూచనలను.. తప్పనిసరిగా పాటించాలని, వాగులు-కాలువలు-నీటి ప్రవాహ ప్రాంతాలకు దూరంగా ఉండాలని నీటిపారుదల శాఖ అధికారులు స్పష్టంగా హెచ్చరించారు.

# మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ డ్రైవర్ అరెస్ట్

❑ రూ.10 కోట్లు ఇవ్వాలని వ్యాపారికి బెదిరింపులు..
❑ ఇనుప రాడ్లతో దాడి కేసులో పోలీసుల చర్యలు




**హైదరాబాద్, ఆగస్టు 23 (జన సంఘర్షణ):**
తెలంగాణ మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ వద్ద డ్రైవర్గా పనిచేస్తున్న వ్యక్తిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. తెల్లాపూర్లోని సుమంత్ నివాసం వద్ద అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, వ్యాపారిపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి విచారణ చేపట్టారు. ఒక వ్యాపారిని రూ.10 కోట్లు ఇవ్వాలని బెదిరించడంతో పాటు, డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో ఇనుప రాడ్లతో దాడి చేసినట్లు ఆరోపణలు రావడంతో ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు గొంగిడి హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఈ ఘటనలో సుమంత్ డ్రైవర్ పాత్రపై విచారణ చేస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఓఎస్డీ సుమంత్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతని ఆచూకీ కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు తొలుత మేడిపల్లి పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, అనంతరం కేసును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. జూబ్లీహిల్స్ పోలీసులు సుమంత్పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి రాజకీయ వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్రెడ్డికి వ్యతిరేకంగా కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలోనే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయనే ప్రచారం సాగుతోంది. అయితే ఈ ప్రచారంపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. గతంలోనూ డెక్కన్ సిమెంట్స్ సంస్థ ప్రతినిధులను తుపాకీతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణలు సుమంత్పై వచ్చినట్లు సమాచారం. ఆ సమయంలో ఆయనను అరెస్ట్ చేసేందుకు వెళ్లిన టాస్క్ఫోర్స్ పోలీసులతో మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మిత వాగ్వాదానికి దిగిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజా ఘటనలో డ్రైవర్ అరెస్ట్ కావడంతో కేసు దర్యాప్తు మరింత కీలకంగా మారింది. వ్యాపారిపై దాడి వెనుక అసలు కారణాలు, రూ.10 కోట్ల డిమాండ్కు సంబంధించిన పూర్తి వివరాలు, ఈ ఘటనలో మరెవరెవరి ప్రమేయం ఉందన్న అంశాలపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# బిచ్కుంద 17వ రేషన్ షాపులో నాణ్యత లేని బియ్యం?

❑ నూకలు, మెరిగెలతో కూడిన బియ్యం పంపిణీపై కార్డుదారుల ఆవేదన.
❑ డీలర్పై చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి



**బిచ్కుంద, ఆగస్టు 23 (జన సంఘర్షణ):**
బిచ్కుంద పట్టణంలోని 17వ రేషన్ షాపులో నాణ్యత లేని బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారంటూ పలువురు రేషన్ కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బియ్యంలో నూకలు, మెరిగెలు అధికంగా ఉన్నాయని, వినియోగానికి ఇబ్బందిగా మారుతోందని వారు ఆరోపిస్తున్నారు. తమకు అందుతున్న బియ్యం నాణ్యతపై వినియోగదారులు డీలర్ను ప్రశ్నించగా, సరైన సమాధానం ఇవ్వకుండా దురుసుగా మాట్లాడుతున్నారని కార్డుదారులు వాపోతున్నారు. రేషన్ బియ్యం తీసుకునే పేద ప్రజల పట్ల డీలర్ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం నాణ్యత విషయంలో అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కార్డుదారులు కోరుతున్నారు. 17వ రేషన్ షాపును సంబంధిత అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి, బియ్యం నాణ్యతను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. నాణ్యత లేని బియ్యం పంపిణీ చేస్తున్నట్లు విచారణలో తేలితే సంబంధిత రేషన్ డీలర్పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో కార్డుదారులకు నాణ్యమైన బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరుతున్నారు.

## రహదారి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలి

❑ జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23(జన సంఘర్షణ)**
చేగుంట (గాంధీ చౌక్) నుండి మెదక్ వెళ్ళు రోడ్డు నకు గల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) నిర్మాణ పనులు తేది: 23.08.2026 అర్ధరాత్రి 12.00 గంటల నుండి ప్రారంభమగుననీ, ఈ కారణంగా చేగుంట నుండి మెదక్ (రాజ చీా.228ు) వద్ద రహదారి రాకపోకలను నిర్మాణ పనులు పూర్తి అయ్యే వరకు తాత్కాలికముగా నిలిపివేయడం జరుగుతుంది. కావున వాహనదారులు ఈ దిగువ చూపబడిన ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించనైనది.
1.ద్వి , త్రి చక్ర వాహనములు వినియోగించుకోవలసిన మార్గము.
ఎల్సీ గేటు వద్ద ఉన్న సీసీ రోడ్ నుండి పాత నేషనల్ హైవే చేగుంట పట్టణ సరిహద్దు అనగా ప్రస్థుత ఆర్ యు బి నుండి బస్సు స్టాప్ ఎదురుగా గల వెంచర్ మీదుగా వెళ్ళవలెను. 2. కార్లు, బస్సులు, డి.సి. యం.వ్యాన్లు మరియు ఇతర వాహనములు వినియోగించుకోవలసిన మార్గము.నార్సింగి నుండి శంకరంపేట (ఆర్) (వయ మిర్జాపల్లి) డబుల్ రోడ్డు మార్గము ద్వారా వెళ్ళుటకు గాను సూచించనైనది. 3. ట్రాక్కులు మరియు భారీ వాహనములు వినియోగించుకోవలసిన మార్గము.రామాయంపేట నుండి లేదా నర్సాపూర్ మార్గము నుండి వెళ్ళవలెను. 4. కార్లు, బస్సులు మరియు డి.సి.యం. వ్యాన్లు ఇతర వాహనములు ఇతర మార్గాలను గలను ద్వారా కూడావినియోగించుకోగలరు. మాసాయిపేట నుండి మెదక్ ప్రయాణించే వాహనములు శంకరంపేట(ఆర్) వయా ధర్పల్లి రోడ్ నుండి వెళుటకు సూచించనయినది. తూప్రాన్ నుండి మెదక్ ప్రయాణించే వాహనములు వెల్దుర్తి - ఉప్పులింగాపూర్ - గవ్వలపల్లి ద్వారా వెళ్ళుటకు సూచించనయినది. కావున జిల్లా ప్రజలు ఇట్టి ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోగలరు. పోలీసుల సూచనలను పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆరేళ్ల ప్రేమ.. పెళ్లికి నిరాకరణ

❑ ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి బైఠాయింపు!
❑ 'పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఇప్పుడు మోసం చేస్తావా?' అంటూ యువతి ఆవేదన

**మెట్పల్లి, ఆగస్టు 23 (జన సంఘర్షణ):**



ఆరేళ్లుగా ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి, ఇప్పుడు మాట మార్చాడంటూ ఓ యువతి ప్రియుడి ఇంటి ముందు బైఠాయించిన ఘటన మెట్పల్లి పట్టణంలోని ఏకలవ్య నగర్లో చోటుచేసుకుంది. యువతి ఆందోళన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. యువతి తెలిపిన వివరాల ప్రకారం.. ఏకలవ్య నగర్కు చెందిన అంగడి శిరీష, అదే కాలనీకి చెందిన పాలకుర్తి సతీష్ గత ఆరు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. సతీష్ గల్ఫ్కు వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత పెళ్లి చేసుకుంటానని తనను నమ్మించాడని శిరీష తెలిపింది. అతని మాటలను నమ్మి తనకు వచ్చిన ఇతర వివాహ సంబంధాలను కూడా తిరస్కరించానని పేర్కొంది.
అయితే ప్రస్తుతం సతీష్ తనను పెళ్లి చేసుకునేందుకు.... నిరాకరిస్తున్నాడని, వేరే పెళ్లి చేసుకోవాలని చెబుతున్నాడని యువతి ఆరోపించింది. అంతేకాకుండా తన తండ్రి తనతో పెళ్లి చేసుకోవద్దని ప్రమాణం చేయించాడని, ఇద్దరి మధ్య వరుస కూడా కుదరదంటూ సతీష్ సాకులు చెబుతున్నాడని ఆమె వాపోయింది. దీంతో తనకు న్యాయం చేయాలని కోరుతూ... శనివారం నుంచి సతీష్ ఇంటి ముందు శిరీష బైఠాయించింది. ఆరేళ్లుగా ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి ఇప్పుడు నిరాకరించడం తనకు తీవ్ర అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు శిరీష తెలిపింది. యువతి ఫిర్యాదుపై పోలీసులు విచారణ... చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాజు సెట్కు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పరామర్శ

❑ విషయం తెలిసిన వెంటనే పిట్లం చేరుకుని ఆరోగ్య పరిస్థితిపై ఆరా



**పిట్లం, ఆగస్టు 23 (జన సంఘర్షణ):**
జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో పిట్లం గ్రామానికి చెందిన రాజు సెట్ రోడ్డు ప్రమాదానికి గురై స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వెంటనే పిట్లం చేరుకుని రాజు సెట్ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఆరా తీశారు. అనంతరం రాజు సెట్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రమాదంలో స్వల్ప గాయాలే కావడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. ప్రమాద విషయం తెలిసిన వెంటనే స్పందించి స్వయంగా పరామర్శించడంతో ఎమ్మెల్యే చూపిన మానవత్వంపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
సోమవారం
24 ఆగస్టు 2026

## నెల్లిమందలో ఘనంగా పాలేటమ్మ జాతర



**సోమల, ఆగస్టు 23 జన సంఘర్షణ):**
సోమల మండలంలోని నెల్లిమంద గ్రామంలో ఆదివారం పాలేటమ్మ జాతరను గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాలేటమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. జాతరను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలమాలలు, తోరణాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. తమ కుటుంబాలకు సుఖసంతోషాలు, ఆరోగ్యం, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో భాగంగా గ్రామంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మేళతాళాలు, డప్పుల మోతల మధ్య నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి, పసుపు, కుంకుమ సమర్పించారు. చిన్నారులు, యువత, వృద్ధులు సైతం ఉత్సాహంగా జాతరలో పాల్గొన్నారు. జాతర సందర్భంగా గ్రామంలో వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు కావడంతో సందడి నెలకొంది. తినుబండారాలు, పూలు, పూజా సామగ్రి, పిల్లల ఆట వస్తువుల దుకాణాలతో పరిసర ప్రాంతం కళకళలాడింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో గ్రామ వీధులు కిక్కిరిశాయి. జాతరను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, గ్రామ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలపై దృష్టి సారించారు. జాతర విజయవంతం కావడంలో గ్రామస్థులు, యువత, ఆలయ నిర్వాహకులు సమష్టిగా కృషి చేశారు. పాలేటమ్మ జాతర తమ గ్రామానికి ఎంతో విశిష్టమైన పండుగ అని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో జాతర నిర్వహిస్తూ గ్రామ ఐక్యతను చాటుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఉబ్బలమడుగు జంక్షన్ వద్ద పోలీసుల స్పెషల్ డ్రైవ్

- **డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్‌పై కొరడా!**

**బి యన్ కండ్రిగ ఆగష్టు 23 జన సంఘర్షణ)**



రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా ఉబ్బలమడుగు జంక్షన్ వద్ద పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఉబ్బలమడుగు పర్యాటక ప్రాంతాన్ని సందర్శించేందుకు వచ్చిన యాత్రికులందరికీ పోలీసులు 'డ్రంక్ అండ్ డ్రైవ్' పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న యువతను గుర్తించి, మోటార్ వెహికల్ (వీఎ) చట్టం ప్రకారం వారిపై చలానాలు విధించి జరిమానాలు వసూలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకే ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు

## బుచ్చినాయుడు కండ్రిగలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన




**బుచ్చినాయుడు కండ్రిగ ఆగష్టు 23 జన సంఘర్షణ):**
మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసులు, హియరింగ్‌లను తహసీల్దార్ లక్ష్మీ నారాయణ పరిశీలించారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా బీఎల్‌వోలు నిర్వహిస్తున్న విధులను సమీక్షించి, ఓటర్లతో సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆదివారం సెలవు రోజైనప్పటికీ మండలంలోని వివిధ పోలింగ్ స్టేషన్లను సందర్శించి బీఎల్‌వోల విధుల నిర్వహణను పరిశీలించారు.

## నిజామాబాద్‌కు ప్రతిష్టాత్మక SKOCH అవార్డు రావాలంటే.. ప్రతి ఓటు కీలకం!

**నిజామాబాద్: /ఆగస్టు 23/ జన సంఘర్షణ)**
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య. ఆధ్వర్యంలో ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందిస్తూ, ప్రజలను భాగస్వాములను చేసిన ప్రతిష్టాత్మక కార్యక్రమం 'మన ఊరు–మన భద్రత–మన బాధ్యత' SKOCH అవార్డుకు నామినేట్ అయింది. ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు గ్రామస్థాయిలో భద్రత, బాధ్యత, పోలీసుల-- ప్రజల మధ్య.... సమన్వయాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం విశేషంగా నిలిచింది. ఈ నేపథ్యంలోSKOCH అవార్డును నిజామాబాద్‌కు... అందించేందుకు ప్రతి ఒక్కరి ఓటు ఎంతో కీలకం. కావున నిజామాబాద్ జిల్లా ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పోలీసు కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొని తమ అమూల్యమైన ఓటును వేసి 'మన ఊరు--మన భద్రత--మన బాధ్యత' కార్యక్రమాన్ని గెలిపించాలని కోరుతున్నారు.

1మన ఊరు కోసం....
2మన భద్రత కోసం..
3మన బాధ్యతగా..
4మన ఓటు -- మన నిజామాబాద్"
5 విజయానికి బాట వేయాలి!


నిజామాబాద్‌కు SKOCH అవార్డు సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి భాగస్వాములు కావాలని మనవి.




## రిజర్వేషన్లను తొలగించాలనే నినాదాలపై అప్రమత్తంగా ఉండాలి

- **డేవిడ్ అంబేద్కర్, విముక్త చిరుతల కచ్చి (VCK) పార్టీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు**

**కోనసీమ/ఆగస్టు 23/జన సంఘర్షణ**
కోనసీమ: దేశంలో రిజర్వేషన్లను తొలగించాలంటూ కొంతమంది చేస్తున్న ఆందోళనలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విముక్త చిరుతల కచ్చి వీసీకే పార్టీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు డేవిడ్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల ప్రాధాన్యత, వాటి వెనుక ఉన్న సామాజిక న్యాయ ఉద్దేశాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వేషన్లను తొలగించాలనే నినాదం కేవలం ఒక అంశంగా చూడకూడదని, దీని వెనుక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు లభిస్తున్న హక్కులను దెబ్బతీసే ప్రయత్నాలు ఉన్నాయా అనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలని సూచించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సామాజిక హక్కులు, భవిష్యత్ తరాల ప్రయోజనాల కోసం ప్రజలు చైతన్యంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వేషన్లపై జరుగుతున్న ఆందోళనలు స్థానిక స్థాయిలోనే కాకుండా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వంటి ప్రాంతాల్లో కూడా జరుగుతున్నాయని పేర్కొంటూ, వాటి ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయవద్దని డేవిడ్ అంబేద్కర్



అన్నారు. సామాజిక మాధ్యమాల్లో కూడా పెద్ద ఎత్తున మద్దతు లభిస్తున్న సందర్భంలో ఈ అంశంపై ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల రక్షణకు సంబంధించిన చట్టాల... విషయంలోనూ రక్షణలను బలహీనపరిచే ప్రయత్నాలను వ్యతిరేకించాలని ఆయన అన్నారు. పార్టీల అభిమానానికి అతీతంగా తమ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. "మన హక్కుల కోసం మనం పోరాడకపోతే భావితరాల భవిష్యత్తుకే పెను ప్రమాదం.... రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ప్రజలు ఐక్యంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమించాలి" అని డేవిడ్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. డేవిడ్ అంబేద్కర్... విముక్త చిరుతల కచ్చి పార్టీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు సెల్: 8143312111 పేర్కొన్నాడు.

## కుప్పం టిడిపి పదకొండో క్లస్టర్లో విజయవంతంగా పూర్తయిన డోర్ టు డోర్ ప్రచారం

- **క్లస్టర్ ఇంచార్జ్ కే.కన్నన్ ఆధ్వర్యంలో టిడిపి యంత్రాంగం తోడుగా కార్యక్రమం పూర్తి.**
- **7 వార్డులు,12 బూత్ ల పరిధిలో 4,101 ఇండ్లను సందర్శించిన టిడిపి యంత్రాంగం.**
- **ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇంటింటా వివరణ.**
- **సమస్యలు తెలుసుకుని జననాయకుడి ద్వారా ప్రభుత్వానికి నివేదించిన కే. కన్నన్.**
- **నిత్యం ప్రజలతో ఉండేందుకు దోహదం చేసిన కార్యక్రమం. క్లస్టర్ ఇంచార్జ్ కే. కన్నన్.**

**కుప్పం,ఆగస్టు 23 జన సంఘర్షణ):**
చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం అర్బన్ తెలుగుదేశం పార్టీ 11 క్లస్టర్లో తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టింది. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ లు ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమానికి రూపకల్పన చేశారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఇంటింటికి తెలుగుదేశం



కార్యక్రమాన్ని చేపట్టారు. అంతేకాకుండా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా జూలై 27వ తేదీన ప్రారంభించారు. ఈ కార్యక్రమంను ప్రతినిత్యం మంత్రి నారా లోకేష్ స్వయంగా పర్యవేక్షిస్తూ పరుగులు తీస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో కూడా గత నెల 27న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుప్పం పురపాలక సంఘం పరిధిలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కుప్పం 11వ క్లస్టర్ ఇంచార్జ్ కె. కన్నన్ ఆధ్వర్యంలో పార్టీ మార్గదర్శకాల ప్రకారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని 27న ప్రారంభించారు. శుక్రవారంతో క్లస్టర్ పరిధిలో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ కే. కన్నన్ ఆధ్వర్యంలో పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకుల సహకారంతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. 11వ క్లస్టర్ పరిధిలో ఏడు వార్డులు 12 బూత్ లు ఉండగా 4,101 ఇండ్లు ఉన్నాయి. మొత్తం ఇండ్లను శుక్రవారం వరకు ఇంటింటా కార్యక్రమం ద్వారా సందర్శించారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటా వివరించారు. అంతేకాకుండా కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రజలతో మమేకమై సమస్యలను సైతం తెలుసుకున్నారు. ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను పార్టీ కార్యాలయంలోని జననాయకుడు వేదిక ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మొత్తం మీద 11వ క్లస్టర్ పరిధిలో క్లస్టర్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకుల సమిష్టి సహకారంతో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co